క్లుప్తంగా

గోవధ నియంత్రణకు చర్యలు తీసుకోవాలి



బోధన్: బక్రీద్ నేపథ్యంలో గోవధ జరుగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం పట్టణ కేంద్రంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఏసీపీ శ్రీనివాస్, రవాణా శాఖ ఎంవీఐ శ్రీనివాస్‌కు నాయకులు వినతి పత్రం అందించారు. స్థానిక గోసేవ సమితి అధ్యక్షుడు సంతోష్ గుప్తా, గోశాల అధ్యక్షుడు నేపాల్ సింగ్, బీజేపీ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పసులోటి గోపి కిషన్, పవన్ కుమార్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు ఏనుగంటి గౌతం గౌడ్, బీవీఎస్ అధ్యక్షుడు కస్ప లింగం, నాయకులు వాసర గంగాధర్, హన్మాండ్లు, సోలాపూర్ శివ, కార్యకర్తలు పాల్గొన్నారు.

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

రెంజల్(బోధన్): పండగలను ప్రశాంతంగా జరుపుకోవాలని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ సూచించారు. బక్రీద్ పండగ సందర్భంగా సాటాపూర్ రైతు వేదికలో శుక్రవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ముస్లీం మైనార్టీ మత పెద్దలు, పశువుల వ్యాపారులకు అవసరమైన సూచనలు అందించారు. వెటర్నరీ డాక్టర్లు నిర్ధారించిన వాటిని మాత్రమే పశువుల సంతలో కొనుగోలు చేయాలని సూచించారు. పరిమితికి మించి వాహనాల్లో పశువులను తరలించవద్దన్నారు. రూరల్ సీఐ విజయ్‌బాబు, ఎస్సై చంద్రమోహన్, మాజీ సర్పంచ్ ఎఖార్‌పాష, కార్యదర్శి మహబూబ్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

టీయూసీఐ మహాసభ విజయవంతం చేయాలి

రుద్రూర్: జిల్లా కేంద్రంలో వచ్చే నెల 1న జరిగే టీయూసీఐ జిల్లా ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని జిల్లా సహాయ కార్యదర్శి బి. మల్లేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం రుద్రూర్ మండల కేంద్రంలో బీడీ కార్మికులతో కలిసి జిల్లా మహాసభ కరపత్రాల ఆవిష్కరించారు. నాయకులు సీహెచ్ ముత్తన్న, లత, లలిత, మౌనిక, జ్యోతి, రేఖ పాల్గొన్నారు.

రేపు సాయుధ పోరాటం- శాంతి చర్చలు అంశంపై సదస్సు

బోధన్: పూర్వ విప్లవ విద్యార్థి వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాయుధ పోరాటం- శాంతి చర్చలు అనే అంశంపై రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు ఆ వేదిక ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కన్వీనర్ విజయ రామరాజు శుక్రవారం తెలిపారు. కేంద్రం, ఛత్తీస్‌గడ్ రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న ఆపరేషన్ కగార్ నేపథ్యంలో కాల్పుల విరమణ పాటించి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలనే ప్రధాన డిమాండ్‌తో సదస్సు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

పథకాల అమలు తీరు పరిశీలన

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం పిప్రి గ్రామాన్ని కేంద్ర ప్రభుత్వ అధికారుల బృందం విక్రం సింగ్ గుర్జార్, శిఖా సింహా, సుదేష్ కంసాల్ శుక్రవారం సందర్శించారు. గ్రామంలో అమలవుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆర్మూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బ్రహ్మానందం, ఎంఈవో రాజ గంగారాం, ఎంపీవో శ్రీనివాస్‌తో సమావేశమై అమలు తీరుపై చర్చించారు.

బైక్ చోరీ

నవీపేట: మండల కేంద్రానికి చెందిన సాబీర్ అనే వ్యాపారికి చెందిన బైక్‌ను గుర్తు తెలియని దుండగులు దొంగిలించినట్లు స్థానికులు శుక్రవారం తెలిపారు. ఆరు బయట నిలిపిన వాహనాన్ని గురువారం రాత్రి దొంగిలించారన్నారు. ఈ విషయమై పోలీసులను వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు.

స్కూల్ కోసం స్థల పరిశీలన

రుద్రూర్: పోతంగల్ మండలం పీఎస్‌ఆర్ నగర్(సోంపూర్ శివారు)లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం కేటాయించిన స్థలాన్ని శుక్రవారం టీజీఈడబ్ల్యూఐడీసీ ఎండీ గణపతి రెడ్డి పరిశీలించారు. ఆయనతో పాటు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాస్ గౌడ్, డీఈలు సుబ్బరాయుడు, రవికుమార్, తహసీల్దార్ గంగాధర్, సర్వేయర్ పోశెట్టి, మాజీ జెడ్పీటీసీలు శంకర్ పటేల్, పుప్పాల శంకర్, మాజీ ఎంపీపీ గంధపు పవన్, మాజీ ఎంపీటీసీలు ఎజాజ్ ఖాన్, కేశ వీరేశం తదితరులు ఉన్నారు.

అక్షర లక్ష్మితో వయోజన విద్య

కమ్మర్‌పల్లి: ఇందూరు అక్షర లక్ష్మి పథకం కింద వయోజనులకు ప్రత్యేక విద్య అందించనున్నట్లు మండల విద్యాధికారి ఆంధ్రయ్య, ఐకేపీ ఏపీఎం కుంట గంగాధర్‌లు తెలిపారు. శుక్రవారం కమ్మర్‌పల్లి ఐకేపీ కార్యాలయంలో నిర్వహించిన మండల మహిళా సమాఖ్య సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతి ఒక్క నిరక్షరాస్యులు అక్షరాస్యత వైపు ప్రయాణించాలని, చదువు మధ్యలో మానేసిన వారు విద్యను కొనసాగించేందుకు వీలుగా దూరవిద్య విధానం అందుబాటులోకి వస్తోందని తెలిపారు. మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మామిడి కమల, కార్యదర్శి వాసవి, కోశాధికారి రోజా రాణి, ఉపాధ్యక్షురాలు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో పశువుల ఆస్పత్రి

- ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి
- పట్టించుకోని అధికార యంత్రాంగం

వర్ని: వర్నిలో పాడి పశువులకు చికిత్స అందించే ఆస్పత్రి శిథిలావస్థకు చేరుకుంది. నేడో రేపో కూలిపోవడానికి భవనం సిద్ధంగా ఉంది. 80 సంవత్సరాల క్రితం గ్రామ రైతులు విరాళాలతో ఈ ఆస్పత్రిని నిర్మించారు. వర్ని మండల కేంద్రంలో ఏడీ స్థాయి ఆస్పత్రి ఉన్నా భవనం మాత్రం కూలడానికి సిద్ధంగా ఉంది. పురాతన కాలం నాటి భవనం స్లాబు పెచ్చులు ఊడి ఇనుప రాడ్లు బయటకు వచ్చి ఎప్పుడు పడిపోతుందోనని ఆస్పత్రి సిబ్బంది భయాందోళనకు గురవుతున్నారు. వర్షం పడితే భవనం స్లాబ్ నుంచి నీరుకారి ఆస్పత్రి మొత్తం జలమయం అవుతోంది. ఆస్పత్రిలో ఉన్న మందులు ఇతర పరికరాలు వర్షపు నీటితో తడిసిపోతున్నాయి. శిథిలావస్థకు చేరిన భవనం స్థానంలో మరో భవనం నిర్మించాలని అధికారులు ప్రజాప్రతినిధులను పదేళ్ల నుంచి స్థానిక పాడి రైతులు కోరుతున్నా ముందుకు రాకపోవడం శోచనీయం.

వరి తర్వాత ప్రధాన జీవనాధారం పాడి పశువులే..

వర్ని, సత్యనారాయణపురం, కోటయ్య క్యాంప్, అంతాపూర్, పొట్టిగుట్ట, సేవాలాల్ తండా, మల్లారం, గంగారెడ్డినగర్ గ్రామాల పశువులు వర్ని ఆస్పత్రికి తీసుకొచ్చి చికిత్స చేయిస్తారు. ఆస్పత్రి పరిధిలో ఉన్న గ్రామాల రైతులు ప్రధానంగా వ్యవసాయం, పాడి పశువులపైనే జీవనం సాగిస్తున్నారు. వరి పంట తర్వాత రెండో ప్రధాన జీవనాధారంగా ఇక్కడి రైతులు పాడిపైనే ఆధారపడి ఉన్నారు. వర్నిలో సుమారు 18 వందల పాడి పశువులు ఉండగా ప్రభుత్వ విజయ డెయిరీతో పాటు మరో 15 ప్రైవేటు పాల డెయిరీలున్నాయి. ఇక్కడి రైతులు గుజరాత్, హర్యానా, మహారాష్ట్ర నుంచి మేలు జాతి పశువులను తీసుకువచ్చి పాల వ్యాపారంతో పాటు పశువుల వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఒక్కొక్క పశువు రోజుకు 20 లీటర్ల వరకు పాలను ఇస్తున్నా పాడి పశువులకు చికిత్స అందించడానికి మాత్రం ఇబ్బందులు పడుతున్నారు. అన్ని రకాల సౌకర్యాలతో పాటు ఆస్పత్రి నూతన భవన నిర్మాణానికి స్థలం ఉన్నా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపకపోవడం గమనర్హం.



పెచ్చులూడిన వర్ని పశువుల ఆస్పత్రి భవనం స్లాబు

రిజిస్ట్రేషన్ చేయిస్తేనే నిధులు..



భవనం పూర్తి శిథిలావస్థకు చేరుకొని ఎప్పుడు పడిపోతుందో అన్న భయం ఏర్పడింది. నూతన భవనాన్ని నిర్మించాలని అధికారులను కోరితే ఉన్న స్థలాన్ని పశుసంవర్ధక శాఖపై రిజిస్ట్రేషన్ చేయిస్తే నిధులు మంజూరు చేయిస్తామని అధికారులు చెబుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇరువురి సమన్వయంతో నూతన పశువుల ఆస్పత్రి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాం. **– రాజు,** వర్ని పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు

ప్రమాదకరంగా మూల మలుపులు



బాల్కొండ నుంచి వన్నెల్(బి)కి వెళ్లే మార్గంలో బాల్కొండ శివారులోని మూల మలుపు

బాల్కొండ: బాల్కొండ మండల కేంద్రం శివారులో వన్నెల్(బి)కి వెళ్లే మార్గంలో, రెంజర్ల శివారులో మూల మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. ఈ మూల మలుపు వద్ద తరుచూ ప్రమదాలు సంభవిస్తున్నాయి. గతంలో కూడ అనేక ప్రమాదాలు జరిగినా ఇప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల రోడ్డు పక్కన పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగే అవకాశం ఉంది. పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగితే మూల మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు మరింత కనిపించకుండా పోతాయి. పిచ్చి మొక్కలు ఏపుగా పెరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. అలాగే సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



రెంజర్ల శివారులో వేంపల్లి వెళ్లే మార్గంలో..

జాగ్రత్తలతోనే సీజనల్ వ్యాధుల నివారణ

రెంజల్(బోధన్): తగిన జాగ్రత్తలు పాటిస్తే సీజనల్ వ్యాధులు రాకుండా ఆరోగ్యంగా ఉంటామని రెంజల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ వినయ్ కుమార్ పేర్కొన్నారు. ఫ్రైడే, డ్రైడేలో భాగంగా శుక్రవారం రెంజల్, వీరన్నగుట్ట గ్రామాలను సిబ్బందితో కలిసి సందర్శించారు. ఆయా గ్రామాల్లో కాలనీ ప్రజలతో కలిసి అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఫీవర్ సర్వే, ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలను పరిశీలించారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అధికారులు శ్రావణ్ కుమార్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



రెంజల్‌లో అవగాహన కల్పిస్తున్న డాక్టర్, సిబ్బంది

బురదజల్లడం మానుకోవాలి



పెర్కిట్(ఆర్మూర్): ప్రజల పక్షాన పనిచేస్తోన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్ష నాయకులు బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని కాంగ్రెస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్ రెడ్డి హితవు పలికారు. పెర్కిట్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సీఎం రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారన్నారు. ఏఎంసీ చైర్మన్ సాయిబాబా గౌడ్, వైస్ చైర్మన్ విట్టం జీవన్ రెడ్డి, నేత మారుతి రెడ్డి, తదితరులున్నారు.

అక్రమ కట్టడాన్ని అడ్డుకోండి

డొంకేశ్వర్(ఆర్మూర్): మండల కేంద్రంలో ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాన్ని అడ్డుకోవాలంటూ డొంకేశ్వర్ గ్రామస్తులు ఎంపీడీవో లక్ష్మీ ప్రసాద్‌కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. గ్రామంలో కెనరా బ్యాంకు దగ్గర ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించి భవనాన్ని నిర్మిస్తున్నారని, దీనికి పంచాయతీ కార్యదర్శి అనుమతి కూడా లేదన్నారు. అయినా సంబంధిత అధికారులు అడ్డుకోవడం లేదని తెలిపారు. భూకబ్జాను అడ్డుకోకపోతే గ్రామంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు పెరిగిపోతాయన్నారు. దీనిపై స్థానిక ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి శేఖర్‌ను వివరణ కోరగా... అనుమతి లేకుండా నిర్మిస్తున్న భవన పనులు ఆపాలని సంబంధిత వ్యక్తులకు సూచించామన్నారు. అయినా వినకపోతే నోటీసులు జారీ చేస్తామని తెలిపారు.



ఎంపీడీవోకు ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు

అగ్నిప్రమాదాలపై అవగాహన

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో శుక్రవారం అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఎలా స్పందించాలో తెలిపారు. అగ్నిమాపక వస్తువులు ఏవిధంగా వాడాలో వివరించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ రవికుమార్, డాక్టర్ అమృతరాంరెడ్డి, అగ్నిమాపక శాఖ సిబ్బంది, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి

వర్ని: జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన బియ్యాన్ని జూన్ నెలలోనే పంపిణీ చేయాలని వర్ని తహసీల్దార్ సాయిలు సూచించారు. శుక్రవారం వర్ని తహసీల్ కార్యాలయంలో రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. జూన్ 1 నుంచి 30 వరకు రేషన్ షాపులు తెరిచి ఉంచి బియ్యం పంపిణీ చేయాలని, సమయపాలన కచ్చితంగా పాటించాలని లేకపోతే డీలర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిప్యూటీ తహసీల్దార్ మమత, ఆర్‌ఐ శ్యామ్ కుమార్, అనురాధ, రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు నగేష్ పాల్గొన్నారు.

అసంపూర్తిగా డబుల్ బెడ్ రూం ఇళ్లు

బోధన్: సాలూర మండలంలోని కుమ్మన్‌పల్లిలో గత ప్రభుత్వ హయాంలో పేదల సొంతింటి కల సాకారం చేసే లక్ష్యంతో ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి ఒకే చోట 30 డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం చేపట్టారు. ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తూ నిర్మాణ పనులను కాంట్రాక్టరుకు అప్పగించారు. 30 ఇళ్లు స్లాబ్ లెవల్ వరకు పనులు పూర్తి చేశారు. నాలుగేళ్ల క్రితం పనులు ప్రారంభమైనా ఇప్పటికీ పూర్తి కాలేదు. ఇంకా పనులు మిగిలి ఉన్నాయి. అప్పట్లో కాంట్రాక్టరుకు ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో పనులు నిలిచిపోయాయి. ఇంటి లోపల భాగంలో మరుగుదొడ్డి, వంట గదికి సంబంధించిన పనులు మిగిలి ఉన్నాయి. ఇళ్లకు కిటికీలు, తలుపులు అమర్చి, తాగు నీటి సౌకర్యం, డ్రైనేజీ వ్యవస్థ నిర్మించినట్లయితే నివాసయోగ్యంగా మారి ఉపయోగంలోకి వస్తాయి. ప్రభుత్వం మారిపోవడంతో డబుల్ బెడ్ రూం ఇళ్ల పురోగతి అధోగతిగా మారింది. నిధులు కేటాయించి మిగిలిన పనులు పూర్తి చేస్తే 30 మందికి నీడ దొరుకుతుందని స్థానికులు అంటున్నారు.



కుమ్మన్‌పల్లిలోని డబుల్ బెడ్‌రూం ఇళ్లు

బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి

ఆర్మూర్‌టౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తోందని తెలంగాణ కో-ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 18వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. అలాగే రాజీవ్ యువ వికాస్ పథకానికి అర్హులను ఎంపిక చేసి రుణాలు అందిస్తుందన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, వైస్ చైర్మన్ జీవన్, మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, 18వ వార్డు ఇన్‌చార్జి ఎస్‌కే బబ్లూ, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

వేల్పూర్: పచ్చనలనడ్కుడలో ఇద్దరు లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు, జీపీ సిబ్బంది గురువారం భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో జీపీ కార్యదర్శి నవనీత, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు గుడాల మోహన్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు టక్కర్ గంగాధర్, జి.నర్సారెడ్డి, నెహ్రూ, లింగేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

కుద్వాన్‌పూర్‌లో..

నందిపేట్(ఆర్మూర్): కుద్వాన్‌పూర్‌లో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కాంగ్రెస్ నేతలు భూమిపూజ చేశారు. గ్రామానికి 58 ఇందిరమ్మ ఇల్లు మంజూరైనట్లు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బైండ్ల ప్రశాంత్ తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు మంద మహిపాల్, ఏఎంసీ డైరెక్టర్ పెంట ఇంద్రుడు, నాయకులు తుక్కన్న, తబ్రెస్, తోట మహేష్, చిరంజీవి, శ్రీకాంత్, నంగి నవీన్ పాల్గొన్నారు.

పాతవారికే పార్టీ పదవులు

రెంజల్(బోధన్): పార్టీ అధికారంలో లేకున్నా వెన్నంటి ఉన్న నాయకులు, కార్యకర్తలకే పదవులు దక్కుతాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొబిన్‌ఖాన్ పేర్కొన్నారు. శుక్రవారం కూనేపల్లి, దండిగుట్ట, బాగేపల్లి గ్రామాల్లో కార్యకర్తల సమావేశం నిర్వహించి గ్రామ కమిటీ సభ్యుల తీర్మానం చేసిన జాబితాను సేకరించారు. 2017 నుంచి పార్టీలో కొనసాగుతున్న వారికే పార్టీ పదవులు అప్పగిస్తున్నట్లు వివరించారు. నాయకులు సాయరెడ్డి, ధనుంజయ్, జావీద్, రొడ్డ లింగం, సురేందర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నేత మొబిన్ ఖాన్

లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ

రెంజల్(బోధన్): ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు, అధికారులు పంపిణీ చేశారు. మండలంలోని దండిగుట్ట, దూపల్లి, కళ్యాపూర్ గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించారు. ఆయా గ్రామాల్లో పలువురు లబ్ధిదారులు గృహ నిర్మాణ పనులకు ముందుకు రావడంతో నాయకులు, అధికారులు భూమి పూజ నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు. మండల పార్టీ అధ్యక్షుడు మొబిన్‌ఖాన్, విండో మాజీ చైర్మన్ సాయరెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్‌జాదవ్, ఏఈ సాయికిరణ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

రెంజల్(బోధన్): బాగేపల్లికి చెందిన బాగిర్త అనే మహిళకు మంజూరైన రూ.48 వేల సీఎం సహాయ నిధి చెక్కును మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం అందించారు. ఇంటికి వెళ్లి చెక్కును అందజేశారు. మండల పార్టీ అధ్యక్షుడు మొబిన్‌ఖాన్, నేతలు సాయిబాబాగౌడ్, సాయరెడ్డి పాల్గొన్నారు.

నకిలీ అమ్మితే కఠిన చర్యలు

కమ్మర్‌పల్లి: నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని కమ్మర్‌పల్లి ఎస్సై అనిల్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఆయా గ్రామాల్లో ఉన్న ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్ దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. షాప్ లైసెన్స్, బిల్లులు, రసీదు బుక్‌లతో పాటు విత్తనాల కంపెనీల లైసెన్స్‌లను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని దుకాణ యజమానులకు సూచించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వేల్పూర్: పడగల్‌లో శుక్రవారం 1999–2000 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు స్థానిక మిత్ర యూత్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు పాద పూజ చేసి శాలువాతో సన్మానించారు. చదువుకున్న రోజుల తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

విజయ తిరంగా ర్యాలీ

రుద్రూర్: మండల కేంద్రంలో శుక్రవారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో తిరంగా ర్యాలీ తహసీల్ కార్యాలయం నుంచి శివాజీ చౌక్ వరకు నిర్వహించారు. అనంతరం రిటైర్డ్ జవాన్ సంజీవ్ కుమార్, ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న సైనికుడు నవీన్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు. మండల బీజేపీ అధ్యక్షుడు ఆలపాటి హరికృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యుడు ప్రశాంత్ గౌడ్, వి.రామ్‌రాజ్, పార్వతి మురళి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇందూర్ చంద్రశేఖర్, కర్క అశోక్, మొత్కురి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ పాల్గొన్న నేతలు, యువకులు

మొక్క నాటిన నూతన దంపతులు

వేల్పూర్: మాజీ ఎంపీ జోగినిపల్లి సంతోష్‌కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా హరితసేన కార్యక్రమంలో భాగంగా పచ్చల నడ్కుడలో శుక్రవారం నూతన వధూవరులు గుడాల వంశీ, వేదశ్రీ పెళ్లి సందర్భంగా మొక్క నాటారు. హరితసేన స్టేట్ కో-ఆర్డినేటర్ భోజనరాయన ఆధ్వర్యంలో వారు మొక్కనాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏదైనా శుభకార్యం మొదలుపెట్టే ముందు మొక్కనాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పాలని కోరారు.



లోతు దుక్కులతో అధిక ప్రయోజనాలు

రెంజల్(బోధన్): వేసవిలో లోతు దుక్కుల ద్వారా నేల ద్వారా సంక్రమించే తెగుళ్లు, పురుగులు మాత్రమే కాకుండా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని రుద్రూర్ ప్రాంతీయ వరి పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు సూచించారు. శుక్రవారం రెంజల్ రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రాకేశ్, పద్మావతిలు రైతుల సందేహాలను నివృత్తి చేశారు. విత్తన శుద్ధి, ఎరువుల వాడకం, పురుగు మందుల వినియోగం, తెగుళ్ల నివారణ, తదితర అంశాలపై వివరించారు. ఏవో శ్రీనివాస్‌రావ్, రెంజల్ విండో చైర్మన్ మొయినొద్దిన్, రైతులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న శాస్త్రవేత్తలు, రైతులు

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

పెర్కిట్(ఆర్మూర్): ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందిస్తున్నట్లు ఆర్మూర్ మండలంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎంలు పేర్కొన్నారు. పెర్కిట్ తెలుగు మీడియం ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు పిప్రి ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం స్థానిక ప్రజాప్రతినిధులతో బడిబాట కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎంలు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ బోధన, ల్యాబ్, గ్రంథాలయ సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. హెచ్‌ఎంలు శ్రీనివాస్, విజయ్ కుమార్, మాజీ కౌన్సిలర్లు లిక్కి శంకర్, ప్రసాద్, ఉపాధ్యాయులు వెంకటరమణాచారి తదితరులు పాల్గొన్నారు.

సినిమా	
పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)	
స్క్రీన్-3	కరాటే కిడ్ లెజెండ్స్-11.20, 5.10.35 ఖలేజా-1.35, భైరవం-7.25
స్క్రీన్-4	భైరవం-10.25, 4.20, 10.15 సింగిల్-1.35, 7.30

మాంసం ధరలు (రూ..)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సుడ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	97,600	వెండి(కిలో)	1,02,500
22 క్యారెట్స్	90,095		

– నిజామాబాద్ బిజినెస్

సంక్షిప్తం

మందకృష్ణ స్వాగత సభకు తరలి రావాలి

బోధన్: పద్మశ్రీ అవార్డు స్వీకరించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణమాదిగ శనివారం తిరిగి వరంగల్ వస్తున్న సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు కార్యకర్తలు తరలి వచ్చి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు లింబూరి లక్ష్మణ్ కోరారు. శుక్రవారం సాలూర మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ గ్రామ ప్రతినిధులతో కలిసి మాట్లాడారు. హన్మకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో సభ ఉంటుందని వెల్లడించారు. నేతలు సుభాష్, రాజు, మొండూరి లస్మయ్య, చంటి, టన్నే రవి, సాయికుమార్, లాలయ్య పాల్గొన్నారు.

బీఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటుకు స్థల పరిశీలన

కమ్మర్‌పల్లి: దొమ్మర్‌చౌడ్‌తండాలో బీఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటుకు రెవెన్యూ అధికారులు స్థలాన్ని పరిశీలించారు. దొమ్మర్‌చౌడ తండా శివారులో సర్వే నంబర్ 184లో రెండు గుంటల భూమిని పరిశీలించామని, నివేదికను కలెక్టర్‌కు పంపిస్తామని తహసీల్దార్ జి.ప్రసాద్ తెలిపారు. ఆర్‌ఐ శరత్, మాజీ సర్పంచ్ భాస్కర్ ఉన్నారు.

వృద్ధులకు వైద్య పరీక్షలు

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం అంకాపూర్ లాలన వృద్ధాశ్రమంతో పాటు పొద్దుటూరి సదానంద్ రెడ్డి వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులకు దేగాం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. అలాగే సంపూర్ణ ఆరోగ్యానికి నిత్యం చిన్నపాటి వ్యాయమాలతో పాటు యోగా అభ్యసించాలని సూచించారు.

ప్రభుత్వం రైతులకు బోనస్ ఇవ్వాలి

ఆర్మూర్‌టౌన్: రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం బోనస్ ఇవ్వాలని ధర్మసమాజ్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి ప్రేమ్‌కుమార్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. కొనుగోలు చేసిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం అర్హులకు అందేలా చూడాలన్నారు. నాయకులు భూమేష్, మహేష్, గాదేపల్లి, కాన్షిరామ్, రాములు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పెర్కిట్(ఆర్మూర్): ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీహెచ్‌వో గిరిబాబు సూచించారు. మామిడిపల్లిలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ.. పూల కుండీలు, కూలర్లు, పాత టైర్లు, కొబ్బరి బోండాల్లో నీటిని తొలగించాలన్నారు. ఆరోగ్య కార్యకర్తలు జక్కుల మోహన్, శ్యామల, ఆశా కార్యకర్తలు మమత, నవ్య పాల్గొన్నారు.

ఘనంగా బొరెడు పోచమ్మ పండుగ

రుద్రూర్: బొప్పాపూర్, చిక్కడపల్లి గ్రామాల్లో శుక్రవారం గ్రామాభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో బొరెడు పోచమ్మ పండుగలను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి వెళ్లి దేవికి బోనాలు సమర్పించారు. పూజలు నిర్వహించారు.

రామన్నపేట్‌లో పెద్దమ్మకు బోనాలు

వేల్పూర్: రామన్నపేట్‌లో శుక్రవారం రాత్రి ముదిరాజ్ వర్గీయులు తమ కులదైవం పెద్దమ్మతల్లికి బోనాలు నిర్వహించారు. మహిళలు మంగళహారతులు, డప్పువాయిద్యాలతో బోనాలు ఎత్తుకొని ఆలయం వరకు ఊరేగింపుగా వెళ్లారు. పెద్దమ్మకు బోనాలతో పూజలు నిర్వహించారు. శనివారం ఆలయం వద్ద అన్నదానం జరుగుతుందని తెలిపారు.